క్లుప్తంగా

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ


శ్రీదేవి

సారంగపూర్: సారంగపూర్ తహసీల్దార్‌గా శ్రీదేవి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సంతోష్‌రెడ్డి ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండకు బదిలీపై వెళ్లగా తాంసి తహసీల్దార్ శ్రీదేవి ఇక్కడకు బదిలీపై వచ్చారు. నూతన తహసీల్దార్‌కు డీటీ శ్రీనివాస్, ఆర్ఐ మంతాజ్ ఘన స్వాగతం పలికారు.


ఎం.సోము

కుభీర్: తహసీల్దార్‌గా ఎం.సోము బాధ్యతలు చేపట్టారు. బజార్‌హత్నూర్ నుంచి బదిలీపై ఈయన వచ్చారు. ఇప్పటివరకు పనిచేసిన విశ్వంభర్ మంచిర్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు అనంతరం తహసీల్దార్‌ను సన్మానించారు. డిప్యూటీ తహసీల్దార్ పద్మ, ఆర్ఐలు నిర్మల, విజయ్ ఉన్నారు.

బదిలీపై వెళ్లిన తహసీల్దార్‌కు వీడ్కోలు

సోన్: కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌కు బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ హిమబిందుకు శనివారం సిబ్బంది పూలమాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఆదిలాబాద్ నుంచి ఎం.శివరాజ్ బదిలీపై ఇక్కడకు వచ్చి తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆర్ఐలు శేఖ్ రఫీ, విజయ, నిశిత, సిబ్బంది వంశీ కృష్ణ, మన్సూర్ పాల్గొన్నారు.

బండి సంజయ్‌ని కలిసిన జెడ్పీటీసీ


సన్మానిస్తున్న జెడ్పీటీసీ జానుబాయి

ఖానాపూర్: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులై కరీంనగర్ చేరుకున్న బండి సంజయ్‌ను పెంబి జెడ్పీటీసీ జానుబాయి ఆధ్వర్యంలో నాయకులు శనివారం కలిసి సన్మానించారు. నాయకులు బుక్య గోవింద్, ఉపేందర్, సదాశివ్, గంగాధర్, శ్రావణ్, సుధాకర్, పవన్, గోపాల్‌రెడ్డి, గిరి, మల్లేశ్, శేఖర్, సాయి, నవీన్, తదితరులు ఉన్నారు.

కేసుల పరిష్కారానికి కృషి చేయండి

భైంసాటౌన్: పెండింగ్, పరిశోధనలో ఉన్న కేసుల పరిష్కారానికి కృషి చేయాలని భైంసా కోర్టు ఏపీపీ అరుణ అన్నారు. శనివారం తన కార్యాలయంలో భైంసా డివిజన్‌పరిధిలోని పోలీసు, అటవీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టులో పెండింగ్‌లో ఉన్న, ఇతర కేసుల విషయమై చర్చించారు. పరిష్కారానికి పలు సూచనలు, సలహాలు చేశారు. సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఖానాపూర్: మండలంలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు మెస్రం నాగోరావు, ఆత్రం బలవంత్‌రావు డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోలాంగూడ పరిధిలోని దేవునిగూడెంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, నూతన అటవీ విధానాన్ని రద్దు చేయాలన్నారు. నాసిక్, శేఖర్, సీతాబాయ్, బీంరావు ఉన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

సారంగపూర్: రైతుబంధు, రైతుబీమా పథకాలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఏవో రాజశేఖర్‌రెడ్డి సూచించారు. మండలంలోని జామ్ గ్రామంలో వ్యవసాయ భూమి ఉండి దరఖాస్తు చేసుకోని రైతుల జాబితా ఆధారంగా జాబితాలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి శనివారం అవగాహన కల్పించారు. కారోబారి సురేష్ తదితరులు ఉన్నారు.

నిందితులను శిక్షించాలి

మామడ: మండలంలోని న్యూసాంగ్వికి చెందిన గుర్రం రాజు మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా యువత అధ్యక్షుడు హరీశ్, గౌరవ అధ్యక్షుడు చిన్నయ్య డిమాండ్ చేశారు. శనివారం బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ధర్మన్న, రిత్విక్, మనోజ్ ఉన్నారు.

కిచెన్ గార్డెన్‌ల ఏర్పాటు

కుంటాల: మండలంలోని సూర్యాపూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం ఈజీఎస్ ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటు చేశారు. ఇందులో కూరగాయ విత్తనాలు విత్తారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

అధ్వానం.. ఏఎంసీ నిర్వహణ!


కాటన్‌యార్డులో తాగి పారేసిన మద్యం సీసాలు


నీటి వసతి లేక కంపుకొడుతున్న మూత్రశాలలు

- దుర్గంధంలో మూత్రశాలలు
- కాటన్‌యార్డులో అసాంఘిక కార్యకలాపాలు
- నీట మునుగుతున్న దుకాణ సముదాయం

భైంసాటౌన్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిసరాలు అధ్వానంగా మారాయి. గాంధీగంజ్‌లోని మార్కెట్ యార్డు ఆవరణలో మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణ సరిగా లేకపోవడంతో పరిసరాలు కంపుకొడుతున్నాయి. మూత్రశాలలకు నీటి వసతి లేకపోవడంతో ఆరుబయటే మూత్ర విసర్జన చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా హమాలీలు, రైతులు ఒకటికి, రెంటికి ఇబ్బంది పడుతున్నారు. మార్కెట్ ఆవరణలో ఇష్టారీతిన ప్రైవేట్ వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రైతులు తమ పంట ఉత్పత్తులు వాహనాల్లో తీసుకొచ్చినప్పుడు ఇబ్బందులు పడుతున్నారు.

పేరుకే రైతుల కోసం..

కాటన్ మార్కెట్ యార్డు పేరుకే రైతుల కోసం అన్నట్లు మారింది. ఈ యార్డులోని రైతు విశ్రాంతి భవనం నిర్వహణ లేక పూర్తిగా నిరుపయోగంగా మారింది. యార్డు ఆవరణ అంతా ప్రైవేట్ వాహనాల పార్కింగ్‌కు అడ్డాగా తయారైంది. సాయంత్రం, రాత్రివేళల్లో కొందరు యార్డు ఆవరణలోనే పేకాట, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. మార్కెట్ కమిటీకి ఆదాయం గణనీయంగా సమకూరుతున్నా..సౌకర్యాల కల్పనలో మాత్రం పాలకవర్గం, అధికారులు పట్టించుకోకపోవడంపై పలువురు రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

నీట మునుగుతున్న దుకాణ సముదాయం



కుభీర్ చౌరస్తాలో ఏఎంసీకి చెందిన దుకాణ సముదాయాలు ఉన్నాయి. దాదాపు 20కిపైగా దుకాణాలు ఉండగా, ఏటా వర్షాకాలంలో దుకాణదారులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్న వర్షం కురిసినా దుకాణాల ముందు నుంచి మురుగునీరు పారుతోంది. దీంతో వ్యాపారులు నిర్వహించుకోలేకపోతున్నామని వాపోతున్నారు. ఇక, గడ్డెన్నవాగు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలినప్పుడు దాదాపు దుకాణాలన్నీ నీట మునుగుతున్నాయి. ఏటా రూ.లక్షల్లో నష్టపోతున్నామని దుకాణదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకవర్గం, అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు.

దుర్గంధం వస్తోంది

ఏఎంసీ మార్కెట్‌యార్డు ఆవరణలో మూత్రశాలలో నీటి వసతి లేదు. మూత్రవిసర్జనకు వెళ్తే దుర్గంధం వెదజల్లుతోంది. తప్పనిసరి పరిస్థితుల్లో బయటికి వెళ్లాల్సి వస్తోంది. అధికారులు మూత్రశాలలు బాగు చేయించాలి. కాటన్‌యార్డులోని రైతు విశ్రాంతి భవనం వినియోగంలోకి తీసుకురావాలి. – సుధాకర్, రైతు, దేగాం

ప్రజల భద్రత కోసమే కార్డన్‌సెర్చ్

- ముథోల్ సీఐ వినోద్


మాట్లాడుతున్న సీఐ వినోద్

తానూరు: ప్రజల భద్రత కోసమే పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ముథోల్ సీఐ వినోద్ అన్నారు. మండలంలోని భోసి గ్రామంలో శనివారం వేకువజాము కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సీఐ తోపాటు నలుగురు ఎస్సైలు, 60 మంది పోలీసులు ఇళ్ల ముందు వాహనాలు, బైక్‌ల ధ్రువపత్రాలు పరిశీలించారు. సరైన పత్రాలు లేని 1 ఆటో, 1 ట్రాక్టర్, 4 వాహనాలు, 105 బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐతెలిపారు. అలాగే అన్ని కిరాణదుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. సీఐ వినోద్ మాట్లాడుతూ వాహనాదారులు తమవెంట వాహన ధ్రువపత్రాలు తెచ్చుకోవాలన్నారు. రోడ్డు నిబంధనలు పాటించని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ క్రైం మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తానూరు, ముథోల్, లోకేశ్వరం, బాసర ఎస్సైలు సందీప్, సాయికుమార్, గణేశ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్

దస్తురాబాద్: పోలీసులు గ్రామాలలో చేపట్టే కమ్యూనిటీ కాంటాక్ట్‌తో నేరాలు నియంత్రించవచ్చని ఖానాపూర్ సీఐ డి.మోహన్ అన్నారు. మండలంలోని ఆకొండపేట గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 66 బైక్‌లు, ఒక ఆటో, కారు, ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్నారు. కడెం, ఖానాపూర్, పెంబి ఎస్సైలు రాజు, శంకర్, రజనికాంత్, ప్రభాకర్‌రెడ్డి, 30 పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

లక్ష్మణచాంద: మండలంలోని మునిపెల్లి, పొట్టపెల్లి (కే), రాచాపూర్, బోరిగాం, కనకాపూర్, వడ్యాల్ తండా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. టీచర్లు, వైద్య సిబ్బంది గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. టీచర్లు సునీత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: కుంటాల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సర్పంచ్ సమత పాల్గొని మాట్లాడారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు జరిపించారు. వైద్యురాలు అమృతయాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మివిశారధ ఉన్నారు.

భైంసారూరల్: పుట్టిన బిడ్డలకు తల్లిపాలు శ్రేయస్కరమని సూపర్‌వైజర్ భారతి అన్నారు. సుంక్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. సర్పంచ్ కుసుమల, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంబరాలు

కడెం: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కేసుపై సుప్రీంకోర్టు స్టే విధించడంతో శనివారం మండల కేంద్రంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు రమేశ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శంకర్ అధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. పార్టీ నాయకులు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, రఫీక్ ఉన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

కుంటాల: హైదరాబాద్‌లో వుమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ జెండర్ డిస్క్రిమినేషన్, వుమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ శిక్షణకు కుంటాల మండలం కల్లూర్ కార్యదర్శి శ్రావణ్, లోకేశ్వరం మండలం కిష్టాపూర్ కార్యదర్శి పాల్గొన్నారు. జెడ్పీ డిప్యూటీ సీఈవో నాగమణి, సాంబశివరావు, రాఘవేందర్ రావులు హాజరై ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

ఇందిరమ్మ క్విజ్ పోటీలు

పెంబి: మండల కేంద్రంలో ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఇందిరమ్మ క్విజ్‌పోటీలు నిర్వహించారు. మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ బహుమతి సాధించిన పెంబి జెడ్పీ పాఠశాల విద్యార్థిని షాలినికి రూ.3 వేలు, ద్వితీయ బహుమతి భరద్వాజ్‌కు రూ.2వేలు, తృతీయ బహుమతి కేజీబీవీ విద్యార్థిని సంజనకు రూ.వెయ్యి అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వప్నిల్‌రెడ్డి, శంకర్, వసంత్, భీంరావు, సలీం ఉన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నర్సాపూర్(జి) : నర్సాపూర్(జి) నూతన తహసీల్దార్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన క.గజానన్‌ను శనివారం మండల రేషన్ డీలర్లు శాలువతో సన్మానించారు. జాదవ్ చంద్రకాంత్, ఎర్రన్న, పిట్ల సాయన్న ఉన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన అంగన్‌వాడీ టీచర్లు

లక్ష్మణచాంద: తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీలతను మండల అంగన్‌వాడీ టీచర్లు శనివారం కలిసి సన్మానించారు. పద్మ, భాగ్యలక్ష్మి, సునీత, వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.

కేసీఆర్, ఐకేరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం


లక్ష్మణచాంద: చామన్‌పెల్లిలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు


కుభీర్: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సారంగపూర్: రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. శనివారం సారంగపూర్‌లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి ఐకేరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఏఎంసీ అధ్యక్షురాలు ఆశ్రితారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, ఆలూరు, కౌట్ల(బి) పీఏసీఎస్ అధ్యక్షులు మాణిక్‌రెడ్డి, నారాయణరెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ మాధవరావు, అడెల్లి ఆలయ రెనోవేషన్ కమిటీ అధ్యక్షుడు చందు, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు రాజ్‌మహ్మద్, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

కుభీర్: గోడాపూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మండల కోఆప్షన్ సభ్యుడు దత్తహరి, మాజీ సర్పంచ్ బాపురావ్, నాయకులు ఎస్‌కె హైమ్మద్, మోరే రవి, సాయినాథ్ ఉన్నారు.

లక్ష్మణచాంద: చామన్‌పెల్లిలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి ఐకేరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, బీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేశ్, మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు జహీరొద్దీన్, సర్పంచ్ గంగాధర్, నాయకులు సురేష్, మధు, శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

డెంగీ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి


రోగులకు అందుతున్న సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకుంటున్న మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్‌చైన్‌గేట్: డెంగీ బాధితులకు జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని శనివారం పరామర్శించారు. వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో విష జ్వరాలు, డెంగీ విజృంభిస్తున్నాయన్నారు. గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని కోరారు. ప్రజలు రోగాలతో బాధపడుతున్నా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఇప్పటి వరకు వైద్యాధికారులతో కనీసం రివ్యూ మీటింగ్ నిర్వహించలేదని విమర్శించారు. కబ్జాలు, కమీషన్లపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని మండిపడ్డారు. ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ల సంఖ్య పెంచాలన్నారు. ముత్యంరెడ్డి, మార గంగారెడ్డి, తక్కల రమణారెడ్డి, అంజయ్య, నాగరాజు, సాయిలు, బాలకృష్ణ, ఆనంద్, కృష్ణ, తులసీరామ్ ఉన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన

కుంటాల: నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై హన్మండ్లు పేర్కొన్నారు. మండలంలోని లింబా(కే) గ్రామంలో సైబర్ నేరాలపై గ్రామస్తులకు శనివారం అవగాహన కల్పించారు. అపరిచితులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు చెప్పవద్దని సూచించారు. అదేవిధంగా ఎస్సై ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. సర్పంచ్ ఆనంద్‌రావుపటేల్, ఏఎస్సై దేవ్‌రావు, సర్వేయర్ రాంచందర్, పంచాయతీ కార్యదర్శి గంగాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఆర్థికసాయం

కుభీర్: మహారాష్ట్రలోని చికిలిలో గోరక్షక్ దళ్‌లో ఇటీవల జరిపిన దాడిలో మండలంలోని సాంగ్వి గ్రామ వాసి రాపెల్లి శేఖర్(26) మృతిచెందాడు. అయన కుటుంభానికి నాందేడ్‌కు చెందిన సనాతన మిత్రమండలి సభ్యులు కుభీర్‌లోని విఠలేశ్వర్ మందిరంలో శనివారం రూ.లక్ష చెక్కు అందజేశారు. దాడిలో గాయపడిన విఠల్, మహేష్, జ్ఞానేశ్వర్, విశాల్‌కు రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం చేశారు. సంస్థ అధ్యక్షుడు రమేశ్‌తోపాటు మాజీ మండల అధ్యక్షుడు విఠల్, మాజీ సర్పంచ్ శివరాం ఉన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జైలు

పెంబి: ఇటీవల డ్రంకెన్‌డ్రైవ్ కేసులో పట్టుబడిన 11 మందిలో నలుగురికి మూడు రోజుల జైలు, ఏడుగురికి ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధిస్తూ ఖానాపూర్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జితిన్‌కుమార్ శనివారం తీర్పునిచ్చారు. ఈ మేరకు ఎస్సై రజనీకాంత్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

'సదర్మాట్‌పై పట్టింపులేని పాలకులు'

ఖానాపూర్: రైతు సంక్షేమమే తమ లక్ష్యమని ప్రచారం చేసే ప్రభుత్వానికి సదర్మాట్ రైతులను ఓటు అడిగే నైతిక హక్కులేదని ఏఐసీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్‌నాయక్ అన్నారు. సత్తన్‌పల్లిలో శనివారం ఆయన మాట్లాడారు. సదర్మాట్ ఆయకట్టు పరిధిలోని రైతులకు నేటికి నీటివిడుదలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదన్నారు. సదర్మాట్‌పై పాలకులకు పట్టింపులేకుండా పోయిందన్నారు. రైతులు నార్లు పోసి సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నిర్మల్‌టౌన్: అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని రాష్ట్ర అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందజేశారు. నాయకుడు విలాస్ ఉన్నారు.

రూ.లక్ష ఆర్థికసాయం అందించాలి

భైంసాటౌన్: బీసీ కులవృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయం ఇస్తామని ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించి నెలలు గడుస్తున్నా సహాయం అందించడం లేదని బీసీ సంఘ నాయకులు అన్నారు. ఈ మేరకు శనివారం భైంసాలోని బస్టాండ్ ఎదుట అంబేద్కర్ విగ్రహం ఎదుట భైఠాయించి నిరసన దీక్ష చేపట్టారు. పోశెట్టి, మహేశ్ ఉన్నారు.

పోలింగ్‌స్టేషన్ తనిఖీ

దస్తురాబాద్: మల్లాపూర్ ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌స్టేషన్ తహసీల్దార్ ఎండీ జాకీర్ శనివారం తనిఖీ చేశారు. ఆర్ఐ గంగన్న, కార్యదర్శి రవీందర్ తదితరలు ఉన్నారు.

దెబ్బతిన్న రోడ్లు పరిశీలన

కుంటాల: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వెంకూర్, పెంచికల్‌పాడ్, సూర్యాపూర్ గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్లను అధికారులు పరిశీలించారు. పాత వెంకూర్, కొత్తవెంకూర్ మధ్య రోడ్డుకు మరమ్మతు చేయించారు. పీఆర్‌డీఈ సురేష్, ఏఈ రఘువంశీ, సర్పంచులు శృతి, సునీత ఉన్నారు.

దిమ్మదుర్తి పాఠశాలలో వైద్యశిబిరం

మామడ: ఆర్‌బీఎస్‌కేలో భాగంగా దిమ్మదుర్తి పాఠశాలలో వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థుల బరువు, ఎత్తు వివరాలను వైద్యసిబ్బంది నమోదు చేసుకున్నారు.

నిరుద్యోగ భృతి అందించాలి

నిర్మల్‌చైన్‌గేట్: నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరుతూ డీఆర్‌వో లోకేశ్‌కు బీజేవైఎం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. అర్జున్, విజయ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

కడెం: ప్రజా సమస్యలపై బీఎస్పీ నిరంతర పోరాటం చేస్తోందని జిల్లా నాయకుడు జగన్‌మోహన్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని విస్మరించాయన్నారు. ఆకాశనంటుతున్న నిత్యావసర, కూరగాయాల ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.

ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలి

ఖానాపూర్: ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పాలని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. మండలంలోని గోసంపల్లె, కొత్తపేటలో ఆయన పర్యటించారు. సంతోశ్, రాజేందర్, అనిల్‌రావు, కిషన్ ఉన్నారు.

తొలిమెట్టుపై శిక్షణ

లోకేశ్వరం: తొలిమెట్టులో భాగంగా ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రాథమిక పాఠశాలల టీచర్లకు శనివారం తెలుగు, ఆంగ్లం, గణితంపై శిక్షణ ఇచ్చారు. మండల రిసోర్స్‌పర్సన్ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కుంటాల: ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు శనివారం స్థానిక ఆదర్శపాఠశాలలో బీఆర్‌ఎస్వీ మండల కన్వీనర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు రూ. పెన్నులు, నోట్ బుక్‌లు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ మహేందర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దశరథ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ప్రసాద్, నాయకులు రాకేశ్, సంతోష్ ఉన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

నిర్మల్‌టౌన్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పేర్కొన్నారు. హరితహారంలో భాగంగా ఆదర్శనగర్ శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ప్రిన్సిపాల్ జగతితో కలిసి మొక్కలు నాటారు.

పూర్వ విద్యార్థినికి సన్మానం

కుంటాల: పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాలలో చదివిన పూర్వవిద్యార్థిని ముద్దం వినయ ఇటీవల టీఎస్ ఎంసెట్‌లో ర్యాంకు సాధించి మల్లారెడ్డి కళాశాలలో సీటు సాధించింది. కాగా, శనివారం వినయను సన్మానించారు. హెచ్‌ఎం ఎల్లన్న ఉన్నారు.

పరామర్శ

కడెం: అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని లింగాపూర్‌కు చెందిన నరేశ్, ఆర్‌ఎంపీ గంగాధర్, సారంగపూర్‌కు చెందిన పలువురిని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ పరామర్శించారు.వర్షాలకు బీజేపీ కార్యకర్త ఇళ్లు కూలడంతో వారిని ఓదార్చారు.

లక్ష్మణచాంద: వడ్యాల్‌కు చెందిన ముత్తన్న ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శనివారం నాయకులు పరామర్శించారు. బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్‌రెడ్డి రూ.10 వేలు అందించారు. డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్ ఉన్నారు.

లక్ష్మణచాంద: చామన్‌పెల్లి రైతులు దేవుని మల్లయ్య, పుణ్యమూర్తి గంగన్న, నూకల గంగమల్లు ఇటీవల మృతి చెందారు. వీరు ఎఫ్ఎస్‌సీఎస్‌లో ఖాతాదారులు కావడంతో వారి ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున నాయకులు ఆర్థికసాయం అందజేశారు. డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, బీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి రమేశ్, మండల అధ్యక్షుడు క్రిష్టారెడ్డి, మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు జహీరొద్దీన్,సర్పంచ్ గంగాధర్ ఉన్నారు.

ప్రభుత్వ బడుల్లో వసతులు కరువు

ఖానాపూర్: రాష్ట్రవ్యాప్తంగా 8624 ప్రభుత్వ పాఠశాలలను మూసివేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని ఏబీవీపీ ఇందూర్ విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ చంద్రగిరి శివ అన్నారు. పట్టణంలో ఆయన మాట్లాడారు. సర్కారు బడుల్లో వసతులు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.

డబుల్ ఇళ్ల జాబితాలో అనర్హులు తొలగించాలి


మున్సిపల్ ఆఫీసు ఎదుట ధర్నా చేస్తున్న బాధితులు

ఖానాపూర్: పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల ఎంపిక జాబితాలో అనర్హులను తొలగించకుంటే బాధితులతో కలిసి అధికారులపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని ఖానాపూర్ మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని సంతోశ్ హెచ్చరించారు. తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల ఎదుట శనివారం వేర్వేరుగా ధర్నా నిర్వహించి కమిషనర్ మనోహర్, అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. లక్కీడీప్‌లో అధికారులు అనేకమంది అనర్హులను ఎంపిక చేశారన్నారు. ఈ విషయమై బాధితులు నెల రోజులుగా ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఆందోళనలు చేస్తున్నా కొందరు పేదలపై అధికార పార్టీ నేతలు అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని తెలిపారు. ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని సాక్షాత్తు ఎమ్మెల్యే, కౌన్సిలర్‌లు చెప్పినా అధికారులు విచారణ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. నాయకులు తోకల బుచ్చన్న, డి.మల్లయ్య, జీవన్, కరిపె రాజశేఖర్, ఇమ్రాన్, కరిపె రంజిత్, పిట్టల భూమన్న, తదితరులు ఉన్నారు.

ఉపాధిలో అక్రమాలకు పాల్పడితే చర్యలు

నిర్మల్‌రూరల్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని డీఆర్‌డీవో విజయలక్ష్మి హెచ్చరించారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్మల్ మండల ఉపాధి హామీ సామాజిక తనిఖీ నిర్వహించారు. నవంబర్ 1, 2020 నుంచి మార్చి 31, 2023 వరకు మూడేళ్ల పాటు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనుల లెక్కలను ఆమె తనిఖీ చేశారు. ఈ పనులను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. కూలీలకు డబ్బులను సక్రమంగా అందించాలన్నారు. అనంతరం ప్రతీ గ్రామంలో చేపట్టిన పనుల వివరాలను పరిశీలించారు. ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు రూ. 2వేలు, జూనియర్ పంచాయతీ సెక్రెటరీకి రూ.వెయ్యి జరిమానా విధించారు. మొత్తం రూ.82,723 రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. సామాజిక తనిఖీ, గ్రామ సభలకు హాజరు కాని కారణంగా వెంకట్రామ్ అనే టెక్నికల్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేశారు. ఎంపీడీవో సాయిరాం, ఏపీవో తుల రామకృష్ణ, ఎస్ఆర్పీ రంజిత్, ఎఫ్ఏలు, టీఏలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల అందజేత

భైంసాటౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జుఫిషాన్ సుల్తానా శనివారం ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఉన్నారు.

ముందస్తుగా ఫ్రెండ్ షిప్ డే..



నిర్మల్ ఖిల్లా: జిల్లాకేంద్రంలోని ప్రియదర్శినినగర్ కు చెందిన అద్భుత్ మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం ముందస్తు స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. సభ్యులు కేక్ కట్ చేశారు. వనజ, రాజేశ్వరి, లలిత, కళ్యాణి, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.